# పాఠము 4: క్రొత్త నిబంధన ప్రవక్తలు

## A. యేసు, గొప్ప ప్రవక్త

1. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక రచయిత యేసునుగూర్చి ఏ ప్రేరణాత్మక సాక్ష్యమిచ్చాడు? హెబ్రీయులకు 1:1-3
2. ద్వితీయోపదేశకాండము 18:15లో నమోదు చేయబడిన మోషే ప్రవచనమును చదువండి. యేసు ఏ విధములలో మోషే ప్రవక్తవలె ఉన్నాడు? ఏ విధములలో భిన్నంగా ఉన్నాడు? (1 పేతురు 2:21-24; యోహాను 6:38)
3. ప్రవచన నెరవేర్పుగా తన పరిచర్యను యేసు ఏ విధంగా వివరించాడు? లూకా 4:18-19 (యెషయా 61:1-2 నుండి ఉటంకించబడినది)
4. యేసు ప్రవచన పరిచర్య ఎంత సంపూర్ణమైనది? యోహాను 17:4
5. నేటి మన జీవితాలకు యేసు చేసిన ఏ ప్రవచనాలు ఎంతో ప్రాముఖ్యమైనవి? యోహాను 14:1-3; యోహాను 5:28-29; అపొస్తలుల కార్యములు 1:8 మొదలైనవి.

## B. అపొస్తలులు మరియు క్రొత్త నిబంధన ప్రవక్తలు

1. అపొస్తలుడు, ప్రవక్త అనే బిరుదులు ఒకే అర్థాన్నిస్తాయా? అపొస్తలులందరూ ప్రవక్తలా? క్రొత్త నిబంధన ప్రవక్తలందరూ అపొస్తలులా?
2. ప్రవక్తలుగా కూడా ఉన్న అపొస్తలులు ఎవరు?
3. క్రొత్త నిబంధన గ్రంథాలను ఏ అపొస్తలులు వ్రాశారు? (మత్తయి, యోహాను, పేతురు, పౌలు)
4. పన్నెండుగురు అపొస్తలులలో లేని క్రొత్త నిబంధన ప్రవక్తలకు కొన్ని ఉదాహరణలు చెప్పండి. (బాప్తిస్మమిచ్చు యోహాను, అన్న, వైద్యుడైన లూకా, మార్కు, యూదా, సీల, పరిచారకుడైన ఫిలిప్పు యొక్క నలుగురు కుమార్తెలు మొదలైనవారు.)
5. అపొస్తలులు మరియు క్రొత్త నిబంధన ప్రవక్తల విధి ఏమిటి? అపొస్తలుల కార్యములు 1:8, 21-26; 15:32; ఎఫెసీయులకు 2:19-20; 3:1-5; 4:11-16

## C. ఆది క్రైస్తవ సంఘములో అబద్ధ ప్రవక్తలు

1. కొండమీది ప్రసంగంలో అబద్ధ ప్రవక్తల గురించి యేసు ఏ హెచ్చరిక ఇచ్చాడు? మత్తయి 7:15.
2. సైప్రస్ ద్వీపములో పౌలు, బర్నబాలను ఎదిరించిన అబద్ధ ప్రవక్త ఎవరు? అపొస్తలుల కార్యములు 13:4-8
3. ఆ అబద్ధ ప్రవక్తకు అపొస్తలుడైన పౌలు ఎలా ప్రతిస్పందించాడు? అపొస్తలుల కార్యములు 13:9-12
4. ఆ అబద్ధ ప్రవక్త వెనుక పనిచేసిన శక్తి ఎవరు? అపొస్తలుల కార్యములు 13:9 ('అపవాది కుమారుడు'); యోహాను 8:44
5. అబద్ధ ప్రవక్తల గురించి అపొస్తలుడైన పేతురు ఏ హెచ్చరిక ఇచ్చాడు? 2 పేతురు 2:1-3
6. 2 పేతురు 2:17లో అబద్ధ ప్రవక్తలను పేతురు ఎందుకు అంత తీవ్రంగా ఖండించాడు? (లూకా 17:1-2 చూడండి)

## D. అంత్యదినాలలో అబద్ధ ప్రవక్తలు

1. భూమి చరిత్ర అంత్యదినాలలో అబద్ధ ప్రవక్తల గురించి యేసు ఏ ప్రవచనము చెప్పాడు? మత్తయి 24:24
2. దేవుని ప్రేరేపిత వాక్యమునకు విరుద్ధంగా నేటి అబద్ధ ప్రవక్తలు ఏ గొప్ప సూచక క్రియలను, అద్భుతములను చేస్తున్నారు?
3. అబద్ధ ప్రవక్తలచేత మోసపోకుండా మనము ఎలా తప్పించుకొనగలము?